# వదలని నొప్పి, అవిటితనం, వ్యాధుల వ్యవహరణ లోదేవుడు నీకెలా సహాయపడతాడు? ప్రోగ్రాం – 3

**అనౌన్సర్:** ఈ రోజు ద జాస్ ఆంకెర్ బర్గ్ షోలో వదలని నొప్పి లేక మరణాంతక వ్యాధి వచ్చినప్పుడు దేవుడు మీకు ఏవిదంగా సహాయపడతాడు?

**జొని ఎర్కసస్ తడ:** నేనిక భరించలేను. మరొక్క రోజు కూడా భరించలేను కాళ్ళు చేతులు పని చెయ్యడెంలేదు. ఐతే దేవా! నీవు శక్తినిస్తే ఈ పక్షవాతంలో కూడా అన్ని పనుల్ని చెయ్యగలను.

**డా. మైకేల్ ఈస్లీ :** క్రీస్తును, విశ్వసించిన అమెరికన్లక్కూడా ఈ సంగతి సరిగా అర్థం కావడం లేదు. మనమీ విధంగా చేస్తే దేవుడు మరింత ఆరోగ్యం, సంపదలను, మరింతగా ఆశీర్వదాల నిస్తాడని ఇక్కడ తలచు కుంటున్నాము ఐతే మనకు కష్టాలు, శ్రమలు వచ్చే అవకాశమే చాలా ఎక్కువగా ఉన్నది.

**అనౌన్సర్:** నేటి మన అతిధులు జోని ఎరిక్సస్ టాడా, ఈమే అవిటి వారికి సేవజేస్తున్న అంతర్జాతియ్య సంస్థ "జోని అండ్ ఫ్రెండ్స్" స్థాపకురాలు. ఇంకా డా. మికాయేల్ యెస్లె - మూడి ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ లో అధ్యక్షులుగా ఉన్నారు. బ్రెస్ వుడ్, టెన్నెస్సిలో ఫెలోషిప్ బైబిలు చర్చికి పాస్టరుగా సేవ చేస్తున్నారు. ఈ జాస్ ఆంకెర్ బెర్గ్ షో ప్రత్యేక కార్యక్రమానికి మిమ్మలను ఆహ్వానిస్తున్నాము.

*****

డా. జాన్ ఆంకర్ బర్గ్: : మా ప్రోగ్రాముకు ఆహ్వానిస్తున్నాము. నేటి అతిధులు జోని ఎరిక్సన్ టాడా, డా. మికాయేల్ ఎస్లేలు. బాధల్ని గురించి మాట్లాడుకుంటున్నాం. మీలో అనేకులు ఇప్పుడు బాధల్లో ఉన్నారు. మనసులో ఏదో బాధ ఉండొచ్చు. మీ ఉద్యోగం పోయిందేమో. ఏదో అవిటితనం వలన మనసులో విపరీతంగా కృంగిపోయి బాధపడుతున్నారేమో. మా అమ్మకు ALS అనే వ్యాధి వచ్చిందని ఆమెకు తెలిసిన సంధర్భం నాకింకా గుర్తున్నది. ఈ వ్యాధితో రెండేళ్ళు ఎంతో బాధపడిన అమ్మ స్నేహితురాలిని మేము ఇటీవల కాలంలోనే పాతిపెట్టాము. కనుక తర్వాతి రెండేళ్ళు తనకు ఏమౌతుందనేది మా అమ్మకు బాగా తెలుసు. మీలో కొందరిదే పరిస్థితిలో ఉన్నారు. ఈ కార్యక్రమం మీ కొరకే. దీన్ని గురించి మీతో ముఖాముఖిగా మాట్లాడగలిగిన వ్యక్తుల్ని, దేవుడు చేసిన సహాయాన్ని చెప్పగలిగిన వ్యక్తుల్ని తీసుకు వచ్చాం, వీరు బాధలలో ఉన్నారు. మికాయేల్, మొదట మీతో ప్రారంభిద్దాం. మనమందరం ఎందుకు బాధలు పడాలో, ఎందుకు బాధలు పడుతున్నామో, బైబిలు ఆధారంగా మీ మూడు కారణాలను చెప్పండి.

డా. మైకేల్ ఈస్లీ : వీటిని విడదియ్యటం కష్టం. ఐతే బాహ్యంగా చూస్తే మొదటి కారణం మన పాపం అనవచ్చు. పాపానికి ఫలితం తప్పక ఉంటుంది. మనలో ఎవరికైనా సరే, ఏదైనా సమస్య వచ్చినప్పుడు, "ఇదిగో ప్రభువా! నేను చేసిన పాపానికి ఇది ఫలితమా అని ప్రశ్నిస్తుంటాము". కీర్తనలు 107. "బుద్ధిహీనులు తమ దుష్ట ప్రవర్తన చేతను తమ దోషము చేతను బాధలు తెచ్చుకొందురు" అని ఈ వచనములో కీర్తనాకారుడు వ్రాస్తున్నాడు. ఇలాంటి కారణాలు అనేకమైనవి ఉన్నాయి. ఐతే ప్రతీ పాపానికీ ఒక శిక్ష ఉంటుంది.

రెండవది, పతనమైన లోకంలో ఉన్నందున శ్రమపడతాం. పరిహారాన్ని కోరుతూ ఈ లోకం మూలుగుతున్నదని పౌలు చెబుతున్నాడు. నేను ఇదిగో వీటిని ధరిస్తున్నాను. గతంలో చాలా కాలం వరకు వీటి అవసరంలేదు.

మనం పతనమైన లోకంలో జీవిస్తున్నాం. అందువలన కొన్ని బాధలు కలుగుతుంటాయి. వీటిని దేవుడే కలిగించాడని చెప్పకూడదు. ఇది పతనమైన లోకం, దానిలో మనం ఉన్నాము.

మూడవది, అధిక బాధను కల్పించే కారణం, మన శ్రమల్ని దేవుడే కోరుతున్నాడేమో. మనం క్రీస్తు శ్రమలలో పాలివారమై యున్నట్లుగా మహానందముతో సంతోషించాలని మొదటి పేతురు పత్రిక మనకు బాధిస్తున్నది. నేను ఆ విధంగా శ్రమలలో సంతోషించలేను. కొన్ని సార్లు నేను చేసిన తప్పులనుబట్టి శ్రమ పడాల్సివస్తుంటుంది. కొన్ని సార్లు క్రీస్తు కోసం శ్రమపడుతుంటాము. ఎందుకు శ్రమ పడాలో నాకు తెలియదు. ఐతే మనం ఈ జీవితంలో ఎన్నడు అర్థంచేసుకోలేని కారణాలను బట్టి క్రీస్తు నామంకోరకు శ్రమలను అనుభవించాలని చెప్పాడు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : ఊ. ఈ కారణాన్ని కొందరు అంగీకరించడంలేదు కనుక ఈ కారణాన్ని గురించి తరువాత లోతుగా చర్చిద్దాం. మొదట ఈ మూడు కారణాలను గమనిద్ధాము. ఐతే ముఖ్యంగా, జోని, వ్యాదుల వలన మానసిక ఒత్తిడుల వలన మనందరం కొన్ని సార్లు క్రుంగుదలకు గురి కావాల్సి వస్తున్నది. ఔను. మీరు చూసిన రకరకాల సంగతులను మీ అనుభవాలను చెప్పారు. తరచుగా మీరు ఇలా కృంగుదలలోకి వెళ్ళడానికి తగిన కారనాలన్నాయని నేను నమ్ముతున్నాను. బైటపాడేందుకు దేవుడు చేసిన సహాయాన్ని చెప్పండి.

**జోని ఎర్క్సస్ తడ:** మైకెల్ ఇప్పుడు చెప్పిన వచనాలకు కృంగుదలకు మంచి సంబంధమున్నది. మానవ జీవితంలో కృంగుదల సహజమైనది. ఇది మనకు తప్పదు. లోకంలో మీకు శ్రమ కలుగునని యేసు చెప్పాడు. అది వేళాకోళంకాదు. మైకెల్ ఇప్పుడు చెప్పిన కారణాలను బట్టి మనకు తప్పక శ్రమలు వస్తాయి. కృంగుదల ఎలా గుంటుందో నాకు బాగా తెలుసు. నేను అనుభవిస్తున్నాను. ముఖ్యంగా అర్ధరాత్రి నేను మంచముపై

పడుకుని ఉన్నప్పుడు, భూమ్యాకర్షణ శక్తి నాకు శత్రువుగా మారినట్లు అనిపిస్తుంది. కనీసం నేను చక్రాల కుర్చీలో కూర్చుని ఉన్నప్పుడు కదులుతున్నట్లు నటించవచ్చు, మంచంపై ఉంటె కొంచం కూడా కదలలేను. చీకట్లో ఇరుక్కుపోయిన భావం.

దేవుడు సర్వోన్నతుడని తెలుసు నా శరీరంలోని ఈ చిన్న బాధ ఆయన ఆజ్ఞానుసారంగా వచ్చిందనీ, ఆయన తలిస్తే దీన్ని తొలిగించగలడనీ తెలుసు. ఆయన తోలిగించకపోవచ్చు. ఇలాంటి ఆలోచనలన్నీ నా మనసులో సదా తిరుగుతుంటాయి. మరో సంగతి, కొన్ని సార్లు నేను తండ్రి వద్దకు వెళ్ళలేను . "నిన్ను చూస్తే భయం. నీ సర్వాధికారం భయంకరం. కనుక, నువ్వేమీ అనుకోకు, తండ్రీ, నేను యేసు వద్దకు వెళ్ళాల్సిందే. ఎందుకంటే మైకేల్ ఇక్కడ చెప్పిన కారణాల్ని బట్టి నీవు నన్నర్థం చేసుకుంటావు. నీవు గ్రహిస్తావు నాకు తోడుంటావు". ఇలాంటి వేదాంతపరమైన విభ్రాంతిని వేదాంత గ్రంధాలు అంగీకరించవని నాకు తెలుసు. దేవత్వము యొక్క సర్వ పరిపూర్ణత క్రీస్తు నందు నివసిస్తున్నదని కొలస్సి 2:9 చెబుతున్నదని తెలుసు. అనగా తండ్రీ కుమారు లిద్దరూ ఒక్కరే. ఇలాంటి సమస్యలలో ఎవ్వరూ సహాయపడకపోయినా, యేసు తప్పక సహాయ పడతాడు.

విపరీతమైన కృంగుదల వచ్చినప్పుడు యేసును గురించి చెప్పబడిన సంగతులన్నీ నిజాలని నాకు నేను ధైర్యం చెప్పుకునేదాన్ని. నాకు నేనే చెప్పుకుని, మాట్లాడుకునే దాన్ని. దావీదు చెప్పుకున్నట్లు నా ఆత్మతో చెప్పుకునేదాన్ని. " నా ప్రాణమా, నీవేల కృంగియున్నావు?" చింతించకు. చింతించకు, ఎందుకిలా కృంగిపోయావు? ఎందుకింత ఆందోళన పడుతున్నావు? దేవునియందు నిరీక్షణ యుంచుము. నాతోనే మాట్లాడుకుంటాను. ఇలాంటి పని చెయ్యకూడదని నేను తలంచడం లేదు. కీర్తనలలో దావీదు ఇదేపని చేస్తున్నాడు. మనతో మనం మాట్లాడుకోవాలి. కీర్తనల గ్రంధం పలుమార్లు చెబుతున్నట్లు మనం దేవుని యొక్క మంచితనాన్ని సదా గుర్తుచేసుకోవాలి.

ప్రభువు దూతతో యాకోబు పెనుగులాడిన సంఘటన ఇక్కడ నాకు గుర్తుకొస్తున్నది. సమూయేలు, దేవుడ్నికి రాతితో ఒక జ్ఞాపకార్థ చిహ్నాన్ని నిర్మించిన సందర్భం నాకు గుర్తుకువస్తున్నది. ఇంతవరకు యేసు సహాయపడ్డాడు. ఇంత దూరం తెచ్చాడు. నన్నింత దూరం తెచ్చిన క్రేస్తూ మరో అంగుళం తీసుకువెల్ల గలడు. ఆయనకు నేనొక అంగుళమిస్తే లక్షల అంగుళాల దీవెనలను ఇస్తాడు. నా జీవితం బాధలమయమని తెలిసి నేను ఈ విదంగా ఆలోచిస్తూ ఉంటాను.

మన భావావేశాల చుక్కాని తలక్రిందులైనప్పుడు మనకు కృంగుదల కలుగుతుందనుకుంటాను. కృంగుదలలో మనం అంతర్ముఖులమై భయంతో, ఆందోళనలోపడతాం. క్రీస్తునూ తండ్రినీ పరిశుద్ధాత్మను గురించీ నిజమని తెలిసిన సంగతుల్ని మనం మళ్ళీమళ్ళీ తలపోస్తునప్పుడు మానసిక చుక్కాని సరైన స్థితిలోకి వస్తుంది. హాయిగా ఊపిరి పీల్చుకుంటాం. మనసు తేలికౌతుంది. కొత్త ఉత్సాహం, మెరుగైన విశ్వాసం ఓహో. ఔను. సూర్యోదయ కాంతి వస్తుంది. బ్రతికున్నాను చేయగలను. దేవుని కృపతో దీన్ని చేస్తాను.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : మైకెల్, వ్యాధి, అనారోగ్యం, జీవితంలో మానసిక సమస్యలు నిరాశను తీసుకుని వస్తాయి. భయంకరమైన నిరాశ. ప్రపంచం నలుపౌతుంది. సరే. చెప్పండి మెడ వ్యాధిని మీరు ఊహించలేదు.

**డా. మైకేల్ ఈస్లీ :** ఊ. మెడలో కడ్డీని బాగించినప్పుడు ఆ తర్వాత వచ్చే సమస్యల్ని గురించి డాక్టర్లు చెప్పలేదు. నా మెడ లోని వ్యాధికి సర్జరీ అవుతుందని ఆశపడ్డాను. చక్రాల కుర్చీలో జీవితం ఉండదనుకున్నాను. ఐతే సర్జరీ దుష్ప్రభావాలు ఆ తర్వాతే తెలిశాయి. నలతగా ఉండేది. తరచుగా నిరాశ కలుగుతుండేది. నిరంతరం కృంగుదల, మనసులో భయం, పిరికితనం, అంతర్ముఖం, కూర్చుంటాను పనిచేసే ఇష్టంలేదు. దీనిని ఇతరులకు ఇచ్చేందుకు ఆశపడుతున్నాను. ఎందుకిలా అయ్యిందనే ప్రశ్న దేవా, ఈ బాధకు

నా కంటే అధిక అర్హులు ఉన్నారు కదా అని తలంచడం. కనుక ఈ నిరాశా నిస్పృహ వలన జీవితమంతా ఇలాగే నొప్పితో అసౌకర్యంలో గడపాల్సి వస్తుందేమో. జోని చెప్పిన అంశం ఇదే. మన బాధను మరచిపోవడం. వేరొక పని చెయ్యడం. మరొక అవిటి వ్యక్తికి సహాయ పడటం లేదా, నా బాధ పైనుండి నా సమస్యపైనుండి మనసును దిశా మళ్ళించడం. క్రీస్తుతో మన నడకలో ఇది చాలా ముఖ్యమైనది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : ఇప్పుడు చిన్న విరామం తీసుకుందాం. తిరిగి వచ్చిన తర్వాత ఒక ముఖ్యమైన అంశాన్ని మాట్లాడబోతున్నాము. బాధలు పడటం వాక్యానుసారమా? ప్రేక్షకులనందరినీ అడుగుతున్నాను, కష్టపడాలని బైబిలు చెబుతున్నదా? జోని, మైకెల్ లాంటి కష్టం కలగకపోవచ్చు, లేదా అంతకంటే పెద్ద కష్టం వస్తుంది. బైబిల్లో ఆ మాట ఎక్కడ ఉన్నది? అమెరికా పశ్చిమ సమాజంలో మేమీసంగతులను తేలికగా తీసుకుంటున్నాము. ఉన్న కొద్ది సమయంలో దీన్ని త్వరగా పరిశీలిద్దాం.

*****

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : మంచిది. మేము మళ్లీ వచ్చాం. మేము జోని ఎరిక్సన్ టాడా తోనూ, డా. మికాయేల్ యెస్లె తోనూ మాట్లాడుతున్నాము. జీవితంలో కష్టాల్ని గురించి చర్చిస్తున్నాం. ఇలాంటి అంశాన్ని మనం మామూలుగా సమాజంలో బాహాటంగా చర్చించం. ఐతే శ్రమ వాక్యానుసారమా? ఇప్పుడు మీకోసం కొన్ని వచనాల్ని చూపించబోతున్నాను. తర్వాత మైకెల్ ని కొన్ని ప్రశ్నలు అడగబోతున్నాను. వచనాల్ని చూడండి. "ఫిలిప్పీ 1:29" "యేసు క్రీస్తు పక్షముగా శ్రమపడుటయు మీకు అనుగ్రహింప బడెను" "కాబట్టి దేవుని చిత్త ప్రకారం భాదపాడువారు సత్ప్రవర్తన గలవారై నమ్మకమైన సృష్టికర్తకు తమ ఆత్మను అప్పగించుకొనవలెను" అని వాక్యం చెబుతుంది. 1 పేతురు 4, "ప్రియులారా, మిమ్మును శోదించుటకు మీకు

కలుగు అగ్నివంటి శ్రమను గూర్చి మీకేదో వింత సంభవించునట్లు ఆశ్చర్యపడకుడి. క్రీస్తు మహిమ బయలు పరచబడినప్పుడు మీరు సంతోషించు నిమిత్తము క్రీస్తు శ్రమల్లో మీరు పాలివారై యునట్లు మీరు సంతోషించుడి". మైకెల్ ఈ వచనాల్ని దృష్టిలో ఉంచుకుని అపోస్తాలుడు పౌలు వీటి ప్రకారం జీవించాడో లేదో చూద్దాం. అన్యులకు సువార్తను ప్రకటించే పనిని దేవుడు, అపోస్తలుడైన పౌఉలుకు అప్పగించాడు, దేశమంతా బోధించే ఉన్నత బాధ్యతను అప్పగించాడు, అతడు క్రొత్త నిబంధనలో ఎక్కువ భాగం రాశాడు. దేవుడు పౌలుకు ఇచ్చిన పిలుపును వివరించండి.

డా. మైకేల్ ఈస్లి : గమనించండి. యూదుల వలన అధికారం పొందిన పౌలు క్రైస్తవుల్ని హింసిస్తున్నాడు. పౌలు దమస్కు మార్గంలో గ్రుడ్డివాడైపోయాడు. దమస్కులో అననీయ అనే ప్రవక్త తన పనిని తాను చేసుకుంటునప్పుడు ప్రభువు దర్శనంలో, "నీవు లేచి దమస్కులోని తిన్ననిదనబడిన వీధికి వెళ్ళుము. అక్కడ పౌలు అనబడే వ్యక్తి ఉన్నాడు. ప్రజల ముందు నన్నుగూర్చి సాక్ష్యమిచ్చుటకు అతనిని ఏర్పరుచు కున్నాను. అతనికి చూపు నివ్వుము" అని చెప్పాడు. అననీయ మాటలు నాకెంతో నచ్చాయి. "అతడి సంగతి తెలుసునా?" అని అడిగాడు. అందుకు ప్రభువు, నీవు వెళ్ళుము. ఇతడు నే నేర్పర్చుకున్న నా సాధనమని చెప్పాడు. నా నామము కొరకు ఎన్ని శ్రమలను అనుభవించ వలెనో నేనతనికి చుబుతానన్నాడు.

డా. జూస్ ఆంకర్ బర్గ్: : ఔను ఇది శుభవార్త దుర్వార్త కాదు.

డా. మైకేల్ ఈస్లి : ఇటువంటి ఉద్యోగం నాకెంత మాత్రం అక్కరలేదు. నాకు ఐశ్వర్యం, డబ్బు పలుకుబడి కావాలి. నిరంతరం వేదనల జీవితం వద్దు. పౌలు, దేవుని సందేశాన్ని బోధించబోతూ, పోయిన చూపును మళ్ళీ పొందుకున్నాడు. ఐతే ఆతర్వాతి కాలంలో అతడు చెరసాలలో, సంకెళ్ళలో బంధించబడి అనేక శ్రమలు

అనుభవించిన సంగతుల్ని చదువుతున్నాం. కనుక అమెరికా ప్రజలకు నచ్చని ఈ సువార్త సందేశం ప్రకారం. కష్టాల్లోనూ మనం క్రీస్తును సేవించాలి.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : రెండవ కొరింధీ పత్రిక ప్రారంభంలో 3-7 వచనాలలో - మనకందరికీ జీవితంలో తప్పక కలగా బోయే శ్రమల ద్వారా, ఇతరులను ఆదరించటం నేర్చుకుంటామనే చక్కని మాటలను చూడగలము.

**డా. మైకేల్ ఈస్లీ :** ఆ తరువాత 11 వ అధ్యాయంలో కొరడాలతో కొట్టబడటము, ఓడపగిలి సముద్రములో పడటం, పాము కాట్లు, స్వజనులవల్ల ఆపదల్లోపడటం, దొంగలవల్ల ఆపదలు వంటివి ఉన్నాయి. పడిన కష్టాల్ని తెలిపాడు. సంఘాలన్నిటిని గూర్చిన చింత ఉన్నదన్నాడు. దీనిని దేవుని మహిమగా తలంచాడు. కనుక శ్రమలు నిండిన పౌలు జీవితాన్ని, అతడు ముమ్మారు ప్రార్ధన చేసినా అతని శరీరంలోంచి తొలగించబడని ముల్లును మనం జ్ఞాపకం చేసుకోవాలి.

క్రీస్తును నమ్మిన విశ్వాసులుగా మనం దీన్ని సరిగా అర్ధం చేసుకోవడంలేదు. నేను ఈ పని చేస్తే దేవుడు మరింత ఆరోగ్యం ధనం, మరింత హెచ్చింపును, సంపదను ఇస్తాడని మనం ఆశపడుతున్నాం. కొన్ని సార్లు మీరు సమస్యల్ని ఎదుర్కోవాల్సి వస్తుంది. మీకు కేన్సరు రావచ్చు, దీర్ఘకాలిక ఎముకల వ్యాధి కలుగ వచ్చు. మీకు ఎన్నడు రాకూడదని తలుస్తున్న భయంకర వ్యాధి మీకు రావచ్చు. కనుక, పౌలు బాధ ఆదరణను ఇస్తున్నది. ఎంత బాధలను అనుభవించబోతున్నారో నేను మీకు చూపిస్తానని దేవుడు నాతోనూ, జోని తోనూ చెప్పలేదు. ఐతే నా బాధల్లో మైకెల్ లా కాక పౌలులా చెయ్యాలని ఆశిస్తున్నాను.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : ఊ. శ్రమల మధ్యలో పౌలు చెప్పిన మాటలను పరిశీలిద్దాం. ఎందుకంటే శ్రమల మద్యలో ఉన్న ప్రేక్షకులు తప్పక దీనిని వినాలి. సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానాన్ని పౌలు శ్రమల్లో కనుగున్నాడు. ఈ లోకానికి సంబంధించని ఉన్నతమైన సమాధానం గురించి చెప్పారు. దాన్ని మరింత వివరించండి.

**డా. మైకేల్ ఈస్లీ :** ఊ. ఈ లోకానికి చెందని అనే మాట నాకు నచ్చింది. మనం తలంచే, శోధనలు, బాధలు యుద్ధాలు లేని సమాదానం ఇది కాదని గ్రహించాలి. ఇది సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానమని వాక్యంలో చెప్పబడింది. నాకు ఇది అర్థం కాలేదు. మీరు దీన్ని గురించి చెప్పారు. జోని కూడా చెప్పింది. నేను కూడా పలు మార్లు దీనిని గురించి చెప్పాను. నా కున్న అనుభవంలో పర్వతంపైన అంచుకు చేరి ఇక ముందుకు వెళ్ళడం వీలు కాదనుకుంటుండగా, దేవుడు మీకు దేనినో దయచేసి ఆశ్చర్యపరుస్తుంటాడు. మీకింకా నొప్పి ఉండొచ్చు. మీకింకా నిరాశ ఉండొచ్చు. ఐతే దీనిలో దేవుని సమాధానమున్నదాని గ్రహిస్తారు. ఇప్పటి శోధనలో, ఈ అసౌకర్యంలో ఆయన ప్రేమతో ఆదరిస్తాడు.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : జోని, శోధనలు, బాధలకు సంబంధించి మీకు గుర్తుకు వస్తున్న వచనాల్ని చెప్పండి. దేవుడెలా సహాయపడతాడో చెప్పండి.

**జోని ఎర్కసన్ తడ:** స్నేహితులకు పౌలు కొన్ని ప్రోత్సాహ వచనాలను వ్రాశాడు రెండవ కొరింధీయులకు మొదటి అధ్యాయంలో అపోస్తులుడైన పౌలు ఆసియాలో ఉన్న సహోదరులకు వ్రాసిన మాటలు నాకు ఎంతగానో నచ్చాయి. "ఆసియాలో మాకు ఏర్పడిన శ్రమ మీకు తెలియకుండుట మా కిష్టము లేదు. మేము బ్రధుకుదుమను నమ్మకం లేక యుండునట్లుగా మా శక్తికి మించిన అత్యధిక భారం వలన మేము

కృంగిపోయితిమి". హాలో నాకిది తెలుసు. పలుమార్లు దీన్ని అనుభవించాను. ఓ దేవా! ఈ కష్టం కంటే చనిపోవడమే మేలు. పౌలు భక్తుడు కూడా ఇలాంటి కష్టాన్ని భరించవలసి వచ్చింది.

తర్వాతి వచనంలో చెబుతున్నాడు. బలమైన వచనం. మృతులను లేపు దేవుని యందేగాని మాయందు మాకు నమ్మికయుంచకుండునట్లు ఈ సంగతులు జరిగెను. ఈ వచనం గురించి ప్రతీ ఉదయం ఆలోచిస్తుంటాను. ఉదయాన్నే నిద్ర లేచిన తర్వాత కూడా కళ్ళు తెరవకుండా పడుకుని ఉండే సమయం ఇది. కిచెన్లో నా స్నేహితురాలు కాఫీకి స్టవ్వు పైన నీళ్ళు వేడి చేస్తూ ఉన్నది. ఆమె నా బెడ్ రూమ్ లోనికి వస్తుందని తెలుసు. మంచం పైననే స్నానం. మల మూత్రాదులలో సహాయం, దుస్తులు తొడిగి నన్ను చక్రాల కుర్చీలో కూర్చో పెట్టి, బాత్రూం లోకి తీసుకెళ్ళి, నా తల దువ్వి, పళ్ళు తోమి, ముక్కు తుడుస్తుంది. నేనింకా కళ్ళు మూసుకునే, ఇక నావల్ల కాదని తలుస్తాను. దీనిని భరించలేను. మరొక్క దినం కూడా భరించలేను. ఈ పక్షవాతాన్ని కూడా జయించి పనులు చెయ్యగలను. నీ చిరునవ్వును, ఇవ్వు యేసు. నీవు నాకు వెంటనే కావాలి. వెంటనే సహాయ పడండి.

ఇప్పుడు చెబుతున్నాను నా స్నేహితురాలు కాఫీ కప్పుతో గదిలోకి వచ్చే సరికి పరలోకపు చిరునవ్వు నా ముఖం పైన కనిపిస్తుంది. ఎంతో కష్టపడి సంపాదించుకున్న పరలోకపు చిరునవ్వు. మైకెల్ ఇప్పుడు చెప్పిన సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానం అదిప్పుడు నాలో ఉన్నది. అపోస్తలుడైన పౌలు ఆ వచనంలో చెప్పిన సంగతి కూడా ఇదే. మృతులను లేపు దేవునిపై మనం ఆధారపడేందుకు జీవితంలో ఇలాంటివి జరుగుతుంటాయి.

శరీరంలో అవిటితనంతో బాధపడుతున్న ప్రజలు రాత్రి నిద్రించి ఉదయాన్నే లేచిన తర్వాత, పడకలోంచి దిగి, త్వరగా స్నానం ముగించి ఉదయాహారాన్ని భుజించి వీలైతే ఇదు నిమిషాలు దేవుని ఎదుట మౌనంగా ప్రార్థన చేసి తర్వాత ఇంటిని విడిచి బైట పనులు చేసుకుంటుంటారు.

మనం ఇలాంటి వారమని యాకోబు నాలుగు చెబుతున్నది. నీవు క్రైస్తవుడవైనా దేవుడు వ్యతిరేకిస్తున్నాడు ఆయనకు గర్వం నచ్చదు. గర్విష్టులు నచ్చరు. ఐతే, బైబిల్లోని ఐతే అనే పదం నాకు నచ్చింది. దేవుడు కృప చూపిస్తాడు దీనులపై సదా కృప చూపిస్తుంటాడు. దీనులైన ఈ ప్రజలు, నిరంతరం కలుగుతున్న కష్టాల వలన, తమకు వేరొక రెవ్వరూ సహాయపడరనే సత్యాన్ని గుర్తించి రక్షకుడైన యేసు క్రీస్తు వద్దకు వస్తుంటారు, వెళ్లేందుకు మరొక స్థలం లేదు. వారి వేదన ఒక కరిచే కుక్కలా వారిపైకి దూకుతూ మామూలు పరిస్థితిలో వారు వెళ్లాలని కూడా తలంచని కలవారి దారిలో ముందుకు నడిపిస్తుంది. యేసు సిలువ వద్ద, కల్వరిలొ మైకెల్, ఇక్కడ ప్రస్తావించిన నేను ఈ ప్రోగ్రాంలో చెప్పిన సంతోషాన్ని మనం కనుగొనగలుగుతాం. ఇది అలౌకికం, నమ్మలేని విషయం, ఐతే సత్యం.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : కృంగుదళ గురించి మాట్లాడుకున్నాం. నిరాశను గురించి కూడా మాట్లాడుకున్నాం. బాధల్ని గురించి చెప్పుకున్నాం. నిరాశను గురించి కొంచం లోతుగా చర్చిద్దాం. విపత్తులో మీ మెడ వెనుక ఎముక విరిగి, శాశ్వతగాయాలైనప్పుడు మీ వయసు 17. సంగతి తెలిసిన తర్వాత మీ జీవితం పూర్తిగా మారిపోయింది. ముందుకు దారి లేదు. ఇక జీవితం బాగు పడదు. బాధలు ఇంకా కొంచం ఎక్కువ అవ్వొచ్చు. ఇంతకంటే పెద్ద నిరాశ ఇంకొకటి ఉంటుందని నేననుకోను. ఎందుకు చెబుతున్నానంటే మనలో కొందరికి ఇలాంటి అనుభవ మున్నది. గొప్ప నిరాశలో పడ్డారు. దాన్లోంచి ఎలా బయటపడ్డారు జోని? దేవుని జవాబేమిటి?

**జోని ఎర్క్సస్ తడ:** ఈ కార్యక్రమంలో నిరీక్షణను గురించి ఇంకా మాట్లాడలేదు. ఐనా, బైబిల్లో నిండుగా ప్రోత్సాహక వచనాలున్నాయి. నన్ను యెషయా 35 ఎంతగానో ప్రోత్సహించింది. ఒక రోజున గ్రుడ్డివారి కన్నులు తెరువబడెను. చెవిటి వారి చెవులు తెరువబడ్డాయి. మూగ వాని నాలుక ఆనందముతో సంతోషగీతములు పాడెను. కుంటివాడు దుప్పివలె గెంతెను. ఓహో. నా దేవా! పక్షవాతం నిరంతరముండదు. అందుకే - మన దీన శరీరమును తన మహిమ శరీరమునాకు సమరూపము గలదానిగా మార్చే క్రీస్తు కొరకు నేను కనిపెట్టుచున్నాను అనే ఫిలిప్పీ 3 లోని వాక్యం నాకు ఎంతో నచ్చింది.

ఈ చక్రాల కుర్చీని పరలోకానికి తీసుకెళ్లాలని ఆశిస్తున్నాను, తీసుకెళ్లగలిగితే - ఇది అసాధ్యమని నాకు తెలుసు. ఒక వేళ తీసుకెళ్తే - దానిని యేసు ముందు పెట్టి - "యేసు దీన్ని చూశావా? లోకంలో మీకు శ్రమలుంటాయని నీవన్న మాట నిజమే". ఎందుకంటే ఈ కుర్చీ అధిక శ్రమ నిచ్చింది. ఐతే దేవా! నేను దాన్లో కూర్చుని బలంగా నీ పై ఆనుకున్నాను. బలంగా ఆనుకుని నీయొక్క బలాన్ని గుర్తించానని చెబుతాను.

ఓదేవా! నీ జ్ఞానానికి వందనాలు నాకు కాళ్ళే కాకుండా చేతులు కూడా పనిచెయ్యక పోవడం మంచి దయ్యింది. ఇందువల్ల ఎసుపై మరింత బలంగా ఆనుకుంటున్నాను. ఇది నాకు రెట్టింపు సంతోషం.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : కార్యక్రమం కొంచం ఉన్నది.సరే. వచ్చేవారం దీన్ని కొనసాగిద్దాం. కాళ్ళు చేతులు పడిపోయిన ప్రజలు, కేన్సరుతో బాధపడే ప్రజలు. మెదడులో గడ్డలు. ఇంకా రకరకాల వ్యాధులతో ప్రజలు బాధపడుతూ, పడకలో పడిపోతున్నారు. ఒంటరులైపోయారు. ఔను, ఈ జీవితానికి అర్థం ఏమిటని అడుగుతున్నారు. నేనెక్కడికెళ్ళాలి. నేనేమీ చెయ్యలేను. జోని. సరే దీన్ని చర్చించబోతున్నాం. వీరి

విషయంలో దేవుడిచ్చే విలువ దేవుని సంకల్పం ఏమిటి? ప్రజలారా! దీన్ని తప్పక చూడండి వచ్చేవారం కలుద్దాం.

*****

మా మరిన్ని టీవీ ప్రోగ్రామల్ని  చూసేందుకు ఉచిత  John Ankerberg Show App చెసుకోండి

"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను

ద జాన్ ఆంకర్ బర్గ్ షో

పోస్ట్ బాక్స్ 8977

చట్టనూగా, TN 37414 అమెరికా.

మా వెబ్ సైట్: JAshow.org